TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 154 | గురువారం15 అక్టోబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

## ప్రధాని మోదీ - 2047 వికసిత్ భారత్

# లక్ష్యానికి రాష్ట్రాల సహకారం అవసరం

- ఎన్నికలప్పుడే రాజకీయాలని.. అభివృద్ధి విషయంలో కాదు
- 2047 నాటికి స్వతంత్ర భారతం వందేళ్లు పూర్తి
- సమాఖ్య అనే పదానికి చాలా బలం ఉంది
- ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం
- తెలంగాణను మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం..
- తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం..
- ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ 5 శాతం కంట్రిబ్యూట్
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని.. ఇందుకు రాష్ట్రాల సహకారం అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని.. అభివృద్ధి విషయంలో కాదని స్పష్టం చేశారు. 2047 నాటికి స్వతంత్ర భారతం వందేళ్లు పూర్తి చేసుకోబోతుందని తెలిపారు. సమాఖ్య అనే పదానికి చాలా బలం ఉందని చెప్పుకొచ్చారు. పురాతన కాలంలో వస్తు మార్పిడి పద్ధతి ద్వారా వ్యాపారం చేసేవారని పేర్కొన్నారు. ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం చాలా ఉందని వెల్లడించారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్ హైటెక్స్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించి, ప్రసంగించారు.



### విజయ్.. నువ్వు ఆరెస్సెస్ దత్త పుత్రుడివి.. డీఎంకే విమర్శ

తమిళనాడులో ఇప్పుడు ఓ చేతి సంజ్ఞ (హ్యాండ్ జెస్చర్) హాట్ టాపిక్‌గా మారింది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ముందుగా దానిని ప్రారంభించగా.. ప్రస్తుతం సీఎం విజయ్ ఆ జెస్చర్‌ను వైరల్ చేశారు. ఇప్పుడు ఆ జెస్చరే టీవీకేపై విమర్శలు గుప్పించడానికి ప్రతిపక్ష డీఎంకేకు ఆయుధంగా మారింది. ఈ చేతి సంజ్ఞకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏడాది మార్చిలో స్టాలిన్ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం నుంచి బయటకు వచ్చి కారు ఎక్కుతుండగా.. మీడియా ప్రతినిధులు ఆయనను ఆపారు.

2

### పోలీసుల దాడుల్లో ఓ విద్యార్థిని వినికిడి శక్తి కోల్పోయింది.. దీనికి బాధ్యులెవరు? : రాహుల్ గాంధీ



2

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ.. నిన్న(మంగళవారం)శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థుల పట్ల ఢిల్లీ పోలీసులు క్రూరంగా వ్యవహరించారంటూ.. రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ఢిల్లీ యూనివర్శిటీలో విద్యాభ్యాసం చేస్తున్న కేరళకు చెందిన అథిరా అనే విద్యార్థిని.. పోలీసుల దాడిలో వినికిడి శక్తి కోల్పోయిందంటూ మండిపడ్డారు.



2

### ఢిల్లీ ఓటర్ల సర్ అంశంపై విచారణకు సుప్రీంకోర్టు నిర్ణయం..

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూౌX=)పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల పునరుద్ధరణ కోసం ఫారం-6 నిబంధనను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.

### బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



2

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈరోజు (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తొమ్మిది జిల్లాల్లో బీఆర్ఎస్ భూములు, హోటల్స్ అన్నీ బయట పెట్టారన్నారు. తమ వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు.



2

### రష్యా సైన్యంలో భారతీయ బాధిత కుటుంబాలకు పరిహారం వేగవంతం చేయాలి: సుప్రీంకోర్టు

రష్యా – ఉక్రెయిన్ యుద్ధంలో బాధితులైన భారతీయుల కుటుంబాలకు పరిహార ప్రక్రియను సులభతరం చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రష్యా సైన్యంలో భారతీయుల మరణంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు ఇచ్చింది.

### వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత: మంత్రి పొంగులేటి

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రక్రియ పూర్తయిందని తెలిపారు



2

### బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం మరో అవకాశం

హైదరాబాద్,

రాష్ట్రంలో బీసీ, ఈబీసీ విద్యార్థులకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద దరఖాస్తు చేసుకునే గడువును పొడిగించింది. అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 31 వరకు దరాఖస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2026 ఫాల్ సెషన్‌లో విదేశాల్లో చదవాలనుకునే అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ పథకం ద్వారా విదేశాల్లో మాస్టర్స్, డాక్టోరల్ కోర్సుల కోసం విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు.

### యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం: మంత్రి తుమ్మల



2

రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

# ప్రధాని మోదీ - 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి రాష్ట్రాల సహకారం అవసరం

### ఎన్నికలప్పుడే రాజకీయాలని.. అభివృద్ధి విషయంలో కాదు

### 2047 నాటికి స్వతంత్ర భారతం వందేళ్లు పూర్తి

### సమాఖ్య అనే పదానికి చాలా బలం ఉంది

### ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం

### తెలంగాణను మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం..

### తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం..

### ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ 5 శాతం కంట్రిబ్యూట్

### తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి








హైదరాబాద్,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని.. ఇందుకు రాష్ట్రాల సహకారం అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని.. అభివృద్ధి విషయంలో కాదని స్పష్టం చేశారు. 2047 నాటికి స్వతంత్ర భారతం వందేళ్లు పూర్తి చేసుకోబోతుందని తెలిపారు. సమాఖ్య అనే పదానికి చాలా బలం ఉందని చెప్పుకొచ్చారు. పురాతన కాలంలో వస్తు మార్పిడి పద్ధతి ద్వారా వ్యాపారం చేసేవారని పేర్కొన్నారు. ఆధునిక యుగంలోనూ సమాఖ్యల అవసరం చాలా ఉందని వెల్లడించారు. ఈరోజు (బుధవారం) హైదరాబాద్ హైటెక్స్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించి, ప్రసంగించారు.

**అందరికీ ఆదర్శంగా మున్నూరు కాపు సామాజిక వర్గం..**

ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఆధునిక కాలంలో వస్తున్న మార్పులను తెలుసుకోవడానికి, అందిపుచ్చుకోవడానికి సమాఖ్యలు చాలా ఉపయోగపడుతాయని వివరించారు. కొత్త తరం అభివృద్ధి చెందాలని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సినిమా, రాజకీయ రంగాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి వివిధ హోదాల్లో రాణించారని కొనియాడారు. ఉన్నత శిఖరాలకు ఎదగడమే కాదని.. అందరికీ ఆదర్శంగా వారు నిలిచారని ఉద్ఘాటించారు. సక్సెస్ స్టోరీలను సమాఖ్య నిక్షిప్తం చేసి కొత్త తరానికి అందించాలని పిలుపునిచ్చారు. అందుకే 2025లో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామని ప్రస్తావించారు.

**తెలంగాణను మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నాం..**

2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాన్ని అని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి ప్రాంతాన్ని (కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఇక్కడ ఐటీ, సేవా రంగాలు, అత్యాధునిక టెక్నాలజీ, ఆవిష్కరణలకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు ఉన్న ప్రాంతాన్ని ౡఖ=జు (పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు. ఈ ప్రాంతంలో తయారీ పరిశ్రమలు, పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ రంగాలను ప్రోత్సహిస్తామని అన్నారు. మిగిలిన గ్రామీణ ప్రాంతాలను =ూ=జు (రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ)గా అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొచ్చారు.

**తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దుతాం..**

ఇక్కడ వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణను ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తీర్చిదిద్దాలన్నదే తమ సంకల్పమని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ 5 శాతం కంట్రిబ్యూట్ చేస్తోందని అన్నారు. దీన్ని 10 శాతానికి చేర్చాలనే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్నామని వివరించారు. నాలుగు వందల ఏళ్ల క్రితమే దేశ, విదేశాల నుంచి వచ్చే పారిశ్రామికవేత్తలకు చార్మినార్ ల్యాండ్ మార్క్‌గా మారిందని ఉద్ఘాటించారు. చార్మినార్ తర్వాత బిజినెస్‌కు ల్యాండ్ మార్క్.. హైటెక్ సిటీ అని చెప్పుకొచ్చారు. నూతన పారిశ్రామిక విధానంలో మీరంతా భాగస్వాములు కావాలని సూచించారు. ఇప్పటి వరకు మనవాళ్లు కేవలం కార్పొరేట్ కంపెనీలకు సర్వీస్ చేసే వైపు మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మన ప్రాంతానికి చెందిన వాళ్లు పెట్టుబడులు పెట్టి గ్లోబల్‌గా ఎదగాలని ఆకాంక్షించారు.

**మహిళల భాగస్వామ్యం ఉన్న దేశాలే ఆర్థికంగా బలపడ్డాయి..**

ఒకసారి మనం ప్రపంచాన్ని గమనిస్తే.. మహిళల భాగస్వామ్యం ఉన్న దేశాలే ఆర్థికంగా బలపడ్డాయని ముఖ్యమంత్రి తెలిపారు. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణలో మహిళలకు రూ. 61 వేల కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని చెప్పారు. ఆర్టీసీ బస్సులకు, పెట్రోల్ బంకులకు, సోలార్ ప్లాంట్స్‌కు మహిళలను యజమానులను చేశామని తెలిపారు. ఈ సందర్భంగా సమాఖ్య ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు సీఎం ఓ సూచన చేశారు. యువతతో పాటు మహిళలను ప్రోత్సహించాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం వైపు నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని తెలిపారు. మంచి విధానాలను తమ ప్రభుత్వం కొనసాగిస్తుందని వెల్లడించారు. 'మీ పెట్టుబడులకు మా భరోసా' ఉంటుందని భరోసా కల్పించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యంగా ముందుకెళ్దామని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమాఖ్య సమ్మిట్‌కు ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ కె.రఘురామ కృష్ణమ రాజు, ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్, వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, దానం నాగేందర్, మున్నూరు కాపు ఫౌండేషన్ ఛైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, జస్టిస్ భవానీ ప్రసాద్, కరీంనగర్ గ్రంథాలయ ఛైర్మన్ సత్తు మల్లేశ్, తదితరులు హాజరయ్యారు. ఇవాళ, రేపు రెండు రోజులపాటు ఆధ్వర్యంలో హైటెక్స్‌లో సమాఖ్య బిజినెస్ సమ్మిట్-2026 జరగనుంది.

## పోలీసుల దాడుల్లో ఓ విద్యార్థిని వినికిడి శక్తి కోల్పోయింది.. దీనికి బాధ్యులెవరు? : రాహుల్ గాంధీ

ఇంటర్నెట్ డెస్క్:

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలంటూ.. నిన్న(మంగళవారం)శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న విద్యార్థుల పట్ల ఢిల్లీ పోలీసులు క్రూరంగా వ్యవహరించారంటూ.. రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఈ మేరకు విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన పాల్గొన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో విద్యాభ్యాసం చేస్తున్న కేరళకు చెందిన అథిరా అనే విద్యార్థిని.. పోలీసుల దాడిలో వినికిడి శక్తి కోల్పోయిందంటూ మండిపడ్డారు. ఈ అమ్మాయికి జరిగిన నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారని రాహుల్ నిలదీశారు. గత నిరసనల్లో ఒక అబ్బాయి కళ్లు కోల్పోతే.. ఈ సారి ఓ అమ్మాయి వినికిడి శక్తి కోల్పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు నిరసనల్లో దాడికి గురైన విద్యార్థులు.. తమపై జరిగిన అన్యాయాలను మీడియాకు వివరించారు. అథిరా మాట్లాడుతూ.. 'నిన్న శాంతియుతంగా నిరసనలు తెలుపుతున్న నన్ను పోలీసు వాహనంలో స్టేషన్‌కు తరలించారు. అమ్మాయిలను అరెస్ట్ చేసిన సందర్భంలో ఓ లేడీ కానిస్టేబుల్ వెంట ఉండాలి కదా.. అని ప్రశ్నించాను. దీనిపై కోప్పడ్డ పోలీసులు.. ఆపకుండా చెంపదెబ్బలు కొట్టారు. ఈ దాడిలో నా కంటికి, చెవికి తీవ్రగాయాలయ్యాయి. ఒక చెవి వినికిడి శక్తిని కోల్పోయింది' అని ఆవేదన చెందారు. మరో నిరసనకారుడు మాట్లాడుతూ.. 'నన్ను, నా సహోద్యోగిని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించి.. 15-20 మంది పోలీసులు అతి దారుణంగా కొట్టారు. పోలీస్‌స్టేషన్ నుంచి ఢిల్లీ సరిహద్దులకు మమ్మల్ని తరలిస్తున్న సమయంలో.. అంకిత్ కసానా అనే కానిస్టేబుల్ దారిపొడవునా కొడుతూనే ఉన్నాడు' అని తెలిపారు. వాంతులు వస్తున్నాయని పోలీసులను అభ్యర్థించగా.. 'బ్యాగ్‌లో వాంతి చేసుకో' అంటూ నిర్లక్ష్యంగా బదులిచ్చారని ఓ విద్యార్థి వాపోయారు. పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న సమయంలో తమను అమానుషంగా కొట్టారని, ప్రైవేట్ పార్ట్స్‌పై దాడి చేశారని ఓ విద్యార్థి తెలిపారు. ఫోన్లు, వాలెట్లను లాక్కొని.. తిరిగి ఇవ్వకుండానే తమను విడుదల చేశారని మరికొందరు ఆరోపిస్తున్నారు.

**దాడులను రికార్డు చేయండి: రాహుల్ గాంధీ**

'పోలీసుల దాడులను ఫోన్‌లో రికార్డ్ తీయండి. దాడులకు సంబంధించి సాక్ష్యాధారాలు ఉంటే.. న్యాయపరమైన పోరాటం చేసే అవకాశం ఉంటుంది. మన దగ్గర సాక్ష్యాలు ఉంటే.. కానిస్టేబుల్ నుంచి అమిత్ షా, మోదీ వరకు ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చు'అని రాహుల్ పేర్కొన్నారు. కాగా.. పోలీసుల దాడులపై మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. 'ముందుగా శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులను అరెస్ట్ చేశారు. ఆపై.. జంతర్ మంతర్‌పై నిషేధం విధించడం ద్వారా నిరసన చేసే హక్కునే కాలరాశారు. ఇప్పటికైనా జ్ఞానేష్ కుమార్‌ను కాపాడడం మానుకోండి' అంటూ హితవు పలికారు.

## విజయ్.. నువ్వు ఆరెస్సెస్ దత్త పుత్రుడివి.. డీఎంకే విమర్శ



ఇంటర్‌నెట్ డెస్క్:

తమిళనాడులో ఇప్పుడు ఓ చేతి సంజ్ఞ (హ్యాండ్ జెస్చర్) హాట్ టాపిక్‌గా మారింది. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ముందుగా దానిని ప్రారంభించగా.. ప్రస్తుతం సీఎం విజయ్ ఆ జెస్చర్‌ను వైరల్ చేశారు. ఇప్పుడు ఆ జెస్చరే టీవీకేపై విమర్శలు గుప్పించడానికి ప్రతిపక్ష డీఎంకేకు ఆయుధంగా మారింది. ఈ చేతి సంజ్ఞకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఏడాది మార్చిలో స్టాలిన్ చెన్నైలోని డీఎంకే ప్రధాన కార్యాలయం నుంచి బయటకు వచ్చి కారు ఎక్కుతుండగా.. మీడియా ప్రతినిధులు ఆయనను ఆపారు. సీట్ల పంపకాల విషయం ఎంతవరకు వచ్చిందని ఆయనను అడిగారు. ఇందుకు స్టాలిన్ బదులిస్తూ సీట్ల పంపకాల విషయం అయిపోయిందని చేతితో ఒక సైగ చేశారు.

**కట్ చేస్తే..**

తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అత్యధిక స్థానాలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారు. జూన్‌లో అసెంబ్లీ సమావేశం జరుగుతుండగా.. డీఎంకేపై సీఎం విమర్శలు చేశారు. తర్వాత డీఎంకే నేతలు వాకౌట్ చేశారు. ఒక చేతి సైగ చేయడానికి తనకు అనుమతి ఇవ్వాలని స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను విజయ్ కోరారు. తర్వాత ఆయన స్టాలిన్ తరహాలో ఒక సైగ చేశారు. దాంతో ఆ జెస్చర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే, అది స్టాలిన్‌కు రిప్లై ఇవ్వడానికి కాదని, సరదా కోసం విజయ్ చేసిన సైగ అని టీవీకే పేర్కొంది. అంతకుముందు స్టాలిన్ ఆ సైగ చేసినపుడు అన్నాడీఎంకే ఆయనను విమర్శించింది. విజయ్ కూడా అలాంటి సైగ చేయడంతో డీఎంకే ఆయనను విమర్శించింది.

**బీజేపీకి బీ టీం టీవీకే**

విజయ్ సైగపై టీవీకే తీవ్రంగా విమర్శించింది. ఆరెస్సెస్ కార్యకర్తలు భగవద్ ధ్వజానికి చేసే ప్రణామంతో విజయ్ సైగను పోలుస్తూ డీఎంకే నేతలు విమర్శలు చేశారు. తాజాగా బుధవారం ఒక పోస్టర్‌ను డీఎంకే విడుదల చేసింది. అందులో ఒక ఆరెస్సెస్ కార్యకర్త ధ్వజప్రమాణం చేస్తున్న బొమ్మ ఉండగా.. పక్కనే విజయ్ సైగ చేస్తున్నట్లు మరో బొమ్మ ఉంది. అంతేకాకుండా ఆరెస్సెస్‌కు విజయ్ దత్తపుత్రుడు అని, బీజేపీకి టీవీకే బీ టీంగా మారిందని విమర్శలు చేసింది. మరోవైపు టీవీకే నేతలు, అభిమానులు విజయ్ సైగను అదేపనిగా చేస్తున్నారు. పలు పార్టీ ఈవెంట్లలో అదొక ఫ్యాషన్‌గా మారింది. ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో విద్యార్థులు విజయ్ సైగ చేస్తున్న వీడియోను టీవీకే మంత్రి ఇటీవలే పోస్టు చేశారు.

## రష్యా సైన్యంలో భారతీయ బాధిత కుటుంబాలకు పరిహారం వేగవంతం చేయాలి: సుప్రీంకోర్టు

ఢిల్లీ,

రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో బాధితులైన భారతీయుల కుటుంబాలకు పరిహార ప్రక్రియను సులభతరం చేయాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రష్యా సైన్యంలో భారతీయుల మరణంపై సుప్రీంకోర్టు బుధవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖలో బాధిత కుటుంబాల కోసం వెంటనే ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని కేంద్రాన్ని ఆదేశించింది. అలాగే రష్యా సైన్యంలో మరణించిన భారతీయులకు డీఎన్‌ఏ (ణచీూ) పరీక్షలు నిర్వహించాలని.. ఇక బాధిత కుటుంబాలకు పరిహారం వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరింది. రష్యాలో భాష తెలియక ఇబ్బంది పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రాంతీయ భాషల్లో సులభంగా సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టమైన సూచన చేసింది. ఏజెంట్ల మోసపూరిత ప్రకటనలను నమ్మి రష్యా వెళ్లిన వారిలో 49 మందిపైగా భారతీయులు మరణించారని సుప్రీంకోర్టు దృష్టికి ఈ సందర్భంగా కేంద్రం తీసుకెళ్లింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న దౌత్య పరమైన చర్యల కారణంగా.. రష్యా సైన్యం నుంచి 139 మందికి పైగా భారతీయులు సురక్షితంగా విడుదలయ్యారని సుప్రీంకోర్టుకు కేంద్రం వివరించింది.

## ఢిల్లీ ఓటర్ల సర్ అంశంపై విచారణకు సుప్రీంకోర్టు నిర్ణయం..

ఢిల్లీ:

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=)పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల పునరుద్ధరణ కోసం ఫారం-6 నిబంధనను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తొలిసారి ఓటర్లుగా నమోదు చేసుకుంటున్నట్లు తొలగించిన ఓటర్లు ప్రకటించాలన్న ఎన్నికల సంఘం (ఈసీ) నిబంధనపై విచారణ సందర్భంగా అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇప్పటికే ఓటర్లుగా నమోదైన వారితో తొలిసారి ఓటర్లమని ప్రకటించేలా చేయడం సమస్యలకు దారితీస్తుందని సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదించారు. ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై అభ్యంతరాలు తెలిపేందుకు గడువు అక్టోబర్ 30తో ముగుస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, తప్పుడు సమాచారం ఇచ్చినట్లు తేలితే క్రిమినల్ చర్యలు, జైలు శిక్ష ఎదురయ్యే ప్రమాదం ఉందనీ ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత ఓటర్ల పేర్ల పునరుద్ధరణకు ప్రత్యామ్నాయ విధానాన్ని రూపొందించాలని పిటిషనర్ల తరపున ప్రశాంత్ భూషణ్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆందోళనలను పరిష్కరించేలా ఉత్తర్వులు జారీ చేస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ హామీ ఇచ్చారు. తదుపరి విచారణ రోజున ఈ అంశాన్ని ధర్మాసనం దృష్టికి తీసుకురావాలని న్యాయవాదికి సూచించారు. అనంతరం, ఈ కేసును అక్టోబర్ 28న ఇతర సర్ పిటిషన్లతో కలిపి విచారించనున్నట్లు ధర్మాసనం తెలిపింది.

## బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు: ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల అవినీతిని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో వివరించారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈరోజు (బుధవారం) మీడియాతో మాట్లాడుతూ.. తొమ్మిది జిల్లాల్లో బీఆర్ఎస్ భూములు, హోటల్స్ అన్నీ బయట పెట్టారన్నారు. తమ వాయిస్ టాంపరింగ్ చేసి సోషల్ మీడియాలో బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపించారు. ఏనుగు ఎక్కి ప్రగతి భవన్‌కు వెళ్తానని చెప్పిన వ్యక్తి ఇప్పుడు ఫాంహౌస్‌లో బందీ అయ్యారని ఎంపీ విమర్శించారు. 'నా పేరు మీద అసైన్డ్ భూములు ఉన్నా, 22ఏ జాబితాలో ఉన్నా, ఇల్లీగల్ భూములు ఉన్నా అక్కడికి మీరు వెళ్లండి. అక్కడే అధికారులను పిలిచి రాసి ఇచ్చేస్తా. తెలంగాణ సమాజానికి నన్ను విలన్‌గా చూపించాలని మాజీ ఐపీఎస్ ఆఫీసర్ మాట్లాడారు. అమెరికాలో 6 ఏళ్లు ఉండి ఫైవ్ స్టార్ హోటల్ కట్టుకున్నా అని కేటీఆర్ చెప్పారు. ఇంత తెలివి ఉన్న కేటీఆర్ కుటుంబం రాష్ట్రాన్ని పాలిస్తే రూ.8 లక్షల కోట్ల అప్పు ఎలా అయింది' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఆర్టిస్టుల డ్రామాలు బంద్ చేయాలంటూ ఎంపీ చామల కిరణ్ కుమార్ హితవుపలికారు.

## వచ్చే బతుకమ్మ నాటికి ఇందిరమ్మ ఇళ్ల అప్పగింత: మంత్రి పొంగులేటి

హైదరాబాద్,

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో రాజకీయ వివక్షకు తావులేదని, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అర్హులైన పేదలందరికీ ఇళ్లు కేటాయిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. క్యూర్ పరిధిలో తొలి విడతగా లక్ష ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందిరమ్మ టవర్స్ పనులకు 23 నియోజకవర్గాల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో తొలి విడతగా 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. పారదర్శకమైన బహిరంగ డ్రా ద్వారా ఫ్లాట్లు కేటాయిస్తామని, లబ్ధిదారులకు ఫ్లాట్‌తో పాటు భూమిలో వాటాకు సంబంధించిన హక్కులు కూడా కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా, ఇందిరమ్మ టవర్స్ లబ్ధిదారులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ నాటికి తొలి విడత లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించడమే లక్ష్యమని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతలో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 2.20 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. అర్హులైన పేదలందరికీ దశలవారీగా ఇళ్లను కేటాయిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.440 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

## యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం: మంత్రి తుమ్మల

హైదరాబాద్,

రానున్న యాసంగిలో వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ నేపథ్యంలో పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పంట వ్యర్థాలను కాల్చకుండా పశుగ్రాసంగా వినియోగించేలా చూడాలని సూచించారు. అవసరమైతే ఖరీఫ్ పశుగ్రాసాన్ని కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. పశుగ్రాసం అందుబాటులో ఉండేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిజిటల్ వ్యవసాయంలో ఏఐ, శాటిలైట్ టెక్నాలజీకి ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ముందే గుర్తిస్తే మధుమేహానికి చికిత్స సులభమే



ప్రపంచ మధుమేహ దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబర్ 14న జరుపుకుంటారు. ఇన్సులిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజును నిర్వహిస్తారు. ఈ సంవత్సరం 'మధుమేహంపై ముందస్తు చర్య' అనే థీమ్‌తో మధుమేహాన్నీ ప్రారంభ దశలోనే గుర్తించడం, మధుమేహ సంకేతాలపై అవగాహన పెంచడం, స్క్రీనింగ్, నిర్ధారణ, ప్రాప్యతను మెరుగుపరచడం, సరైన వైద్యం అందించడం, వ్యాధి ప్రమాదాలను తగ్గించడం, అందరికీ మెరుగైన ఆరోగ్యం అందించడం ఈ రోజు ప్రధాన ఉద్దేశం. మధుమేహాన్ని ముందస్తుగా గుర్తించడం చాలా కీలకం. మధుమేహాన్ని ప్రారంభ దశలలో గుర్తించడం ద్వారా డయాబెటిక్ కీటోయాసిడోసిస్ వంటి ప్రాణాంతక పరిస్థితులను నివారించవచ్చు. గుండె జబ్బులు, మూత్రపిండాల వైఫల్యం, దృష్టి లోపం, నరాలు దెబ్బతినడం (డయాబెటిక్ న్యూరోపతి) వంటి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు లేదా ఆలస్యం చేయవచ్చు. అంతర్జాతీయ డయాబెటిస్ ఫౌండేషన్ ప్రకారం, సుమారు 54.1కోట్ల మంది వయోజనులు టైప్ 2 డయాబెటిస్ బారిన పడే ప్రమాదంలో ఉన్నారని అంచనా. అవగాహన కార్యక్రమాలను, నాణ్యమైన డయాబెటిస్ వైద్య వేదికలను ప్రోత్సహించడం ద్వారా డయాబెటిస్‌ను దాని ప్రారంభ దశలోనే నిర్వహించడం, నివారించడంపై ప్రజలకు అవగాహన కల్పించడం ప్రపంచవ్యాప్తంగా అత్యంత ముఖ్యమైన కార్యాచరణ. సరైన జీవనశైలి అలవాట్లు, సరైన ఆహార నియంత్రణ (గ్లైసెమిక్ ఇండెక్స్ 50 కంటే తక్కువ ఉన్న ఆహారం) ద్వారా టైప్ 2 డయాబెటిస్‌ను నివారించవచ్చు. టైప్ 2 డయాబెటిస్ అనేది ఇన్సులిన్ తగినంతగా ఉత్పత్తి కాకపోవడం, సమర్థవంతంగా ఉపయోగించబడకపోవడం (దీనిని ఇన్సులిన్ రెసిస్టెన్స్ అని కూడా అంటారు) అనే ఒక పరిస్థితి. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని పాటించడం, స్వీయ పర్యవేక్షణ, రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులను గమనించడం, వైద్యులను క్రమం తప్పకుండా సంప్రదించడం ద్వారా దీనిని తిరిగి సాధారణ స్థితికి తీసుకురావచ్చు. ˇష్యా డీజిల్‌పై ట్రంప్ ద్వంద్వనీతి మధుమేహాన్ని నియంత్రించడానికి కొన్ని నివారణ చిట్కాలు. చక్కెర, శుద్ధి చేసిన పిండి పదార్థాల వినియోగాన్ని నివారించండి. ఒకేసారి కొద్ది మొత్తంలో భోజనం చేసే అలవాటు చేసుకోండి. పీచుపదార్థాలు, తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారాన్ని చేర్చండి. ధూమపానం మానేయండి, ఇది ఇన్సులిన్ నిరోధకతను ప్రోత్సహిస్తుంది. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేసే అలవాటు చేసుకోండి. రక్త కొలెస్ట్రాల్ స్థాయిపై దృష్టి పెట్టండి. ఎల్‌డిఎల్ (లో-డెన్సిటీ లిపోప్రొటీన్) 100 కంటే తక్కువ, హెచ్‌డిఎల్ (హై-డెన్సిటీ లిపోప్రొటీన్) 20 కంటే ఎక్కువ, ట్రైగ్లిజరైడ్స్ 150 కంటే తక్కువ ఉండాలి. రక్తపోటును సరిగ్గా నియంత్రించుకోండి. అది 130/80 లేదా అంతకంటే తక్కువగా ఉండాలి. టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచే శీతల పానీయాలు, చక్కెర కలిపిన ఇతర పానీయాలను తీసుకోవడం మానుకోండి, మామూలు నీటిని తాగే అలవాటు చేసుకోండి. డయాబెటిస్ వ్యాధిలో సాధారణంగా చాలా మంది రోగులు ఎదుర్కొనే సమస్య డయాబెటిస్ న్యూరోపతి. డయాబెటిక్ న్యూరోపతి అనేది మధుమేహం వల్ల కలిగే నరాల దెబ్బ. ఇది శరీరంలో ఎక్కడైనా నరాలను దెబ్బతీయగలదు. దీనికి ఖచ్చితమైన కారణం తెలియదు. అయితే, రక్తంలో చక్కెర చాలా కాలం పాటు చాలా ఎక్కువగా ఉన్నప్పుడు, అది నాడీ వ్యవస్థను దెబ్బతీస్తుంది. దెబ్బతిన్న రక్తనాళాలు, అధిక రక్త కొవ్వులు, ఊబకాయం, ధూమపానం కూడా ఈ ప్రమాదాన్ని పెంచుతాయి. డయాబెటిస్ సాధారణ లక్షణాలు: కాళ్ళు, పాదాలు, చేతులలో నొప్పి, బలహీనత, తిమ్మిరి, జలదరింపు సాధారణం. జీర్ణవ్యవస్థ, మూత్ర వ్యవస్థ, రక్తనాళాలు, గుండె, కళ్ళను నియంత్రించే నరాలు కూడా ప్రభావితం కావచ్చు. న్యూరోపతి నాలుగు ప్రధాన రకాలు: పెరిఫెరల్ న్యూరోపతి అత్యంత సాధారణ రకం. ఇది పాదాలు, కాళ్ళు మరియు చేతులను ప్రభావితం చేస్తుంది. లక్షణాలు తిమ్మిరి, జలదరింపు, మంట, కండరాల నొప్పితో కూడిన తీవ్రమైన నొప్పి, కండరాల బలహీనత, స్పర్శకు అధిక సున్నితత్వం మరియు పాదాల నొప్పి. అటానమిక్ న్యూరోపతి శరీరం స్వయంచాలక విధులను ప్రభావితం చేస్తుంది. ప్రాక్సిమల్ న్యూరోపతి : తొడలు, తుంటిలో నొప్పిని, తొడ కండరాలలో బలహీనతను కలుగజేస్తుంది. ఇది కూర్చున్న స్థితి నుండి లేవడాన్ని కష్టతరం చేస్తుంది. ఛాతీ, పొత్తికడుపు గోడలో కూడా నొప్పి అనిపించవచ్చు. మోనోన్యూరోపతి : ఒకే నాడిని ప్రభావితం చేస్తుంది. ఇది కళ్ళు కేంద్రీకరించడంలో ఇబ్బంది, ఒక వైపు ముఖ పక్షవాతం, చేతులలో తిమ్మిరి, జలదరింపు, చేతి బలహీనత, పిక్క, పాదంలో నొప్పి, పాదం వంగిపోవడం (ఫుట్ డ్రాప్) వంటి వాటికి కారణం కావచ్చు. చికిత్స ప్రధానంగా రక్తంలో చక్కెరను లక్ష్య పరిధికి దగ్గరగా ఉంచడంపై ఆధారపడి ఉంటుంది. నరాల నష్టాన్ని నివారించడానికి లేదా ఆలస్యం చేయడానికి ఇది ఉత్తమ మార్గం. సంప్రదాయ వైద్యంతోపాటు సహాయక చికిత్సగా హోమియోపతిని ఉపయోగించవచ్చు. రక్తంలో గ్లూకోజ్‌ను సాధారణ పరిమితుల్లో ఉంచాలి. వ్యక్తిగత రోగికి తగినట్లుగా రోగలక్షణాలు, రోగి లక్షణాలు పరిగణనలోకి తీసుకొని చికిత్స చేయవలసి ఉంటుంది. న్యూరోపతికి సాధారణంగా పరిగణించబడే హోమియోపతి ఔషధాలు. ఆర్సెనికం ఆల్బమ్: చేతులు, పాదాలలో మంట. ప్లంబమ్ మెటాలికమ్: అవయవాల కండరాలు పలచబడటం లేదా క్షీణించడం. కోనియమ్ మాకులేటమ్: కండరాల బలహీనత. హెలోనియాస్ డయోకా: పాదాలు మొద్దుబారడం. సల్ఫర్: పగటిపూట పాదాలు చల్లగా ఉండటం, రాత్రిపూట అరికాళ్ళలో మంట, చల్లని ప్రదేశం కోసం ఆరాటం,

## బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

## రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %శౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ అలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్‌ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %శూశ్రీంశీ =ఘ్రిం% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

## రూపాయి చారిత్రాత్మక పతనం

### డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# నేనెప్పుడూ పాలకుడిని కాదు ప్రజా సేవకుడినే: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**శాయంపేట హనుమకొండ అన్వేషనేత్రం, అక్టోబర్ 14, 2026**

"నేనెప్పుడూ పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడినే. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజల్లోనే ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నా. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు క్యాంపు కార్యాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి" అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 31వ, 50వ డివిజన్ పరిధిలోని దీన్‌దయాళ్ నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కాలనీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...

శాయంపేట డివిజన్‌లో గత మూడేళ్లుగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పూర్తిస్థాయి గ్రామీణ వాతావరణం కలిగిన శాయంపేట డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

గతంలో శాయంపేట పరిధిలోని కొన్ని కాలనీలకు ఎమ్మెల్యేలు సైతం పర్యటించని పరిస్థితి ఉండేదని, తాను గెలిచిన నాటి నుంచి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని అన్నారు.

ఇప్పటికే పలు కాలనీల్లో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని వివరించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేశామని తెలిపారు.

ఇంకా ఇళ్లు మంజూరు కావాల్సిన అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రానున్న రోజుల్లో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి పలు స్థానిక సమస్యలను తీసుకువచ్చారు. వాటిలో కొన్నింటిని అక్కడికక్కడే సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే, మిగిలిన సమస్యలను కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ మార్క విజయ్, మాజీ కార్పొరేటర్లు మామిండ్ల రాజు, నెక్కొండ కవిత కిషన్, డివిజన్ అధ్యక్షుడు సత్తు రమేష్, మాజీ అధ్యక్షుడు సురేందర్, స్థానిక కాలనీ నాయకులు అశోక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





**నకిరేకల్ నియోజకవర్గం**

కట్టంగూర్ మండలం ఆటిపాముల గ్రామానికి చెందిన నూకల నాగరాజు గారి కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి...!!

అనంతరం నకిరేకల్ పట్టణంలోని సువర్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన శ్రీపతి సురేష్ బాబు గారి కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ప్రజా గాయని వేముల పుష్పక్క గారు.

ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, పాల్గొన్నారు




# ఘనంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు



ఇంద్రపాలనగరం: యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంద్రపాలనగరం ముద్దుబిడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజల అభిమానాన్ని చూరగొన్న జననేత శ్రీ పూస బాలకిషన్ అన్న గారి జన్మదిన వేడుకలు గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇంద్రపాలనగరం మెయిన్ రోడ్ వద్ద కేక్ కట్ చేసి పూస బాలకిషన్ అన్న గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీ పూస బాలనర్సింహా గారు పాల్గొని బాలకిషన్ కు శుభాకాంక్షలు తెలిపారు .

ఈ జన్మదిన వేడుకల్లో గ్రామ వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పూస బాలకిషన్ అన్న అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

జై కాంగ్రెస్! ?
జై వేముల వీరేశం అన్న
జై పూస బాలకిషన్ అన్న!

# గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలని డిల్లీ లో కేసీ వేణుగోపాల్‌కు వినతి -

**సీఎం రేవంత్ రెడ్డి గారు , వేం నరేందర్‌రెడ్డి గార్లపై పూర్తి విశ్వాసం: డాక్టర్ రామకృష్ణ పెరుమాండ్ల**

న్యూ ఢిల్లీ అక్టోబర్ 14; గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం వస్తే పేదలకు ఎక్కువ సేవ చేయాలనే ఆలోచనతో కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి సచిన్ సావంత్‌ను ఆయన కలిసి తన అభ్యర్థనను తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానం, విద్యార్థి దశ చీూఖ× నుండి పార్టీ కోసం చేసిన సేవలు, ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ ప్రజాసంఘాలు విలేకరుల సమావేశాల ద్వారా రామకృష్ణ కు ఎంఎల్సీ విజ్ఞప్తులను, రాజకీయ అనుభవంతో కూడిన బయోడేటాను కేసీ వేణుగోపాల్‌కు అందజేశారు.



**అధిష్టానంపై సంపూర్ణ విశ్వాసం**

కాంగ్రెస్ అధిష్టానంపై తనకు పూర్తి నమ్మకం ఉందని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులను నాయకత్వం తప్పకుండా గుర్తిస్తుందన్న విశ్వాసం ఉందని కాంగ్రెస్ నేత డాక్టర్ పెరుమాశీడ్ల రామకృష్ణ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి గారు , రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి గార్లపై తనకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. పార్టీ కోసం చేసిన సేవలను, తన రాజకీయ ప్రస్థానాన్ని పరిగణనలోకి తీసుకుని గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**పార్టీ సేవలకు గుర్తింపు దక్కుతుందనే ఆశ**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రజలకు మరింత చేరువగా ఉండేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు గుర్తింపు ఇస్తుందనే తన ఆకాంక్ష అని రామకృష్ణ పేర్కొన్నారు. పదవులు బాధ్యతతో కూడినవని, అవకాశం లభిస్తే ప్రజాసేవకు మరింత విస్తృతంగా కృషి చేయవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులకు సముచిత ప్రాధాన్యం కల్పించడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవికి సంబంధించి పార్టీ ముఖ్య నేతలను కలిసి తన అభ్యర్థనను వివరించిన నేపథ్యంలో, అధిష్టానం నిర్ణయంపై రామకృష్ణ ఆశలు పెట్టుకున్నారు. తన రాజకీయ అనుభవం, పార్టీకి అందించిన సేవలకు గుర్తింపుగా ఎమ్మెల్సీ అవకాశం లభిస్తుందనే నమ్మకంతో ఉన్నారు.

# మిర్యాలగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి చిలుకూరి సుధా బాలకృష్ణ గారికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాసేవే పరమావధిగా, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తూ, మిర్యాలగూడ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో ముందుకు సాగుతున్న మా ప్రియమైన చైర్‌పర్సన్ సుధా బాలకృష్ణ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు







శ్రీ మహాచండీ దేవిగా కొలువైన అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరిసి...

ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలతో నిండాలని కోరుకుంటూ శ్రీ దేవి నవరాత్రుల శుభాకాంక్షలు..

నేనావత్ దేవరన్ నాయక్
యువనేత – దేవరకొండ

# ఎమ్మెల్యే బాలునాయక్ గారిని కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి

## పట్టభద్రుల ఓటరు నమోదు, పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే





**దేవరకొండ, అక్టోబర్ 14:**

ఉమ్మడి నల్లగొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్‌రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టి, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనలు, పార్టీ ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటరు నమోదు పెంచేందుకు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గారి విజయానికి శ్రేణులతో కలిసి దేవరకొండ నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పట్టభద్రుల ఓటర్లను నమోదు చేయించాలని సూచించారు.



మర్యాద పూర్వకంగా సి ఎమ్ రేవంత్ రేడ్డి ని కలిసిన నకేరెకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్

# హైకోర్టు ఆదేశాలతో వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌లో ధాన్యం కొనుగోళ్లు పునఃప్రారంభం

## రాజకీయ కక్షతోనే తప్పుడు ఆరోపణలు

## సిబ్బంది, కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేశారు

## రైతులకు గిట్టుబాటు ధర దక్కాలి.

## కార్మికుల ఉపాధిని కాపాడాలి

## ప్రెస్‌మీట్‌లో వజ్ర రైస్ ఇండస్ట్రీస్ నిర్వాహకులు వట్టే జానయ్య యాదవ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 14 ( అన్వేషనేత్రం): స్థానిక రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యం సరఫరా చేయాలనే లక్ష్యంతో 2021లో వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించామని ఆ పరిశ్రమ నిర్వాహకులు వట్టే జానయ్య యాదవ్ తెలిపారు. మిల్లులో ఎలాంటి లోపాలు లేకుండా సేవలు అందించామని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో వజ్రా రైస్ ఇండస్ట్రీస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు, నాలుగు నెలలుగా సివిల్ సప్లైస్,



విజిలెన్స్, పోలీసు శాఖల ద్వారా తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేసి కేసులు నమోదు చేశారని ఆరోపించారు.

హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి

మిల్లును అడ్డుకోవడం లేదా సీజ్ చేయడం విషయంలో అధికారుల చర్యలను సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించామని ప్రతినిధులు తెలిపారు. ఈ వ్యవహారంలో హైకోర్టు తదుపరి చర్యలు, పెనాల్టీలకు సంబంధించి ఆదేశాలు జారీ చేసిందని, వాటికి సంబంధించిన ప్రతులను అధికారులకు అందజేశామని వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని కోరారు.

రైతులు, కార్మికుల ప్రయోజనాలు కాపాడాలి

మిల్లులో కొనుగోళ్లు నిలిచిపోవడం వల్ల రైతులు, కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది మంది కార్మికుల జీవనోపాధిపై ప్రభావం పడటంతో పాటు, రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లభించని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆరోపించారు. ఇలాంటి పరిణామాలు దళారులకు ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని విమర్శించారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తాం

హైకోర్టు ఆదేశాల ప్రకారం వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌లో తిరిగి ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తున్నట్లు ప్రతినిధులు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. రైతుల ప్రయోజనాలు, కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు చట్టబద్ధంగా వ్యవహరించాలని వారు కోరారు. కార్యక్రమంలో ఆయన వెంట చాంద్ పాషా, అడ్వకేట్ రాజు, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, రఘు మోహన్, కోటి, లింగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వేదంత భజన మందిరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :14 ( అన్వేషనేత్రం):

జిల్లా కేంద్రంలోని వేదాంత భజన మందిరం వద్ద దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఐదవ రోజు అట్ల బతుకమ్మ వేడుకలను ఆడుతూ పాడుతూ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డల పండుగ బతుకమ్మ అని ప్రకృతి సిద్ధంగా లభించే వివిధ రకాల పూలతో పేర్చి గౌరమ్మను పూజించడం గొప్ప సంప్రదాయమన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఆడపడుచులందరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో వేదాంత భజన మందిరం ఆలయ కమిటీ సెక్రటరీ నకిరేకంటి రాజశేఖర్, అర్చకులు సింగరాచార్యులు, రాఘవాచార్యులు, సోమ అశోక్, సోమ సుమన్ ఓరుగంటి చంద్రశేఖర్, వరగాని వెంకన్న, శీలా శంకర్, కక్కిరేణి రామ్మూర్తి, మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### పేట ఇరిగేషన్ జిల్లా కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### వేడుకలను ప్రారంభించిన ఇరిగేషన్ సి ఇ నాగభూషణం, ఎస్ ఈ శ్రీనివాస్





సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్: 14 (అన్వేషనేత్రం):

తెలంగాణ పూల పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ శాఖ సీఈ నాగభూషణం, ఎస్ ఇ శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో టీ జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను వారు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ ఆవశ్యకతను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతియట బతుకమ్మ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని టీజీవోస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులు ఆడుతూ పాడుతూ బతుకమ్మ ఆడి సందడి చేసి అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ యాదగిరి, సత్యనారాయణ, రామ్ కిషోర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి భూక్య పాండు నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రమేష్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, రవి కిషన్, గోవిందరాజులు, సుస్మిత, సునీత, సువర్ణరేఖ, రామకృష్ణ ,హరికృష్ణ, నవీకాంత్, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ ధరావత్ స్వప్న, జాయింట్ సెక్రటరీ మల్సూర్, ఈసీ మెంబర్ ఉమామహేశ్వర్, ఏఈఈలు మమత, సుస్మిత,భవాని, హారిక, శృతి, సుజాత, సంధ్య, రుబీనా, కీర్తి, భవాని, కీర్తి, మానస, సరిత, అధ్యక్షులు వెంకన్న , సీనియర్ అసిస్టెంట్సు ప్రకాష్ , కృష్ణ , జయలక్ష్మి, మానస, జానకి , రజిత , బాలు,తదితరులు పాల్గొన్నారు.

## బి ఐ ఎస్ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా శ్రీమతి పి శ్రీదేవి

నల్గొండ అక్టోబర్ 14 (అన్వేషనేత్రం):-

ప్రభుత్వ ఉన్నత పాఠశాల నల్గొండలో డైట్ లో బయోసైన్సు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న శ్రీమతి శ్రీదేవి రాష్ట్రస్థాయిలో ఉత్తమ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్వహించిన మానక్ మహోత్సవంలో బెస్ట్ బి ఐ ఎస్ మెంటర్ గా ఎంపికయ్యి రాష్ట్ర మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి గారి చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయులు డి.చందు నాయక్, ఉపాధ్యాయులు చంద్రమౌళి, నర్సిరెడ్డి, పి ఏడుకొండలు ,హైమావతి, సరళ ,ఆండాలు, విద్యార్థులు అభినందనలు తెలియజేయడం జరిగింది.




## సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



(పరకాల - అన్వేషనేత్రం, అక్టోబర్ 14, 2026)

పరకాల పట్టణ కేంద్రంలోని గొర్ల అంగడి మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలకు హాజరయ్యే మహిళలు, ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే దామెర చెరువు వద్ద నిర్వహించనున్న బతుకమ్మ నిమర్జన ఏర్పాట్లను పరిశీలించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు, ఆడపడుచులు ఆనందోత్సాహాల మధ్య ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. మహిళా సోదరీమణులకు స్వాగతం పలికేలా హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. మైదానంలో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

## హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఎన్నికైన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి ఘన సన్మానం

(హనుమకొండ - అన్వేషనేత్రం, అక్టోబర్ 14, 2026)

హనుమకొండ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డిని ల్యాదెల్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డికి అభినందనలు తెలిపిన నాయకులు, ఆయన నాయకత్వంలో రెడ్‌క్రాస్ సంస్థ సమాజానికి మరిన్ని విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆపదలో ఉన్నవారికి, పేదలకు, అత్యవసర వైద్య సాయం కావలసిన వారికి సేవలు అందించడంలో రెడ్‌క్రాస్ మరింత ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ల్యాదెల్ల గ్రామానికి చెందిన చింతం రంజిత్, ల్యాదెల్ల కుమారస్వామి, ల్యాదెల్ల విజేందర్, కోడెపాక సతీష్, ల్యాదెల్ల చిన్న, ఆకునూరు శ్రావణ్, బాబు, కోడెపాక రమేష్, ల్యాదెల్ల శ్రీను, ల్యాదెల్ల దాసు, ల్యాదెల్ల కాశి, రమేష్ తదితరులు పాల్గొని నూతన చైర్మన్‌కు శుభాకాంక్షలు అందజేశారు.



## కాకతీయ యూనివర్సిటీలో ఘనంగా టీ సి ఏ యు 19 స్టేట్ లీగ్ 2026 ప్రారంభం



(హనుమకొండ - అన్వేషనేత్రం, అక్టోబర్ 14, 2026)

హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీ మైదానంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ టీ సి ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన టీ సి ఏ యు 19 స్టేట్ లీగ్ -- 2026' పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి హనుమకొండ మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు మార్తినేని ధర్మారావు మరియు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ స్టేట్ లీగ్ మ్యాచ్‌లో బెల్లంపల్లి మరియు భూపాలపల్లి జట్ల మధ్య ఉత్సాహపూరిత వాతావరణంలో మ్యాచ్ సాగింది. యువ క్రీడాకారుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు, గ్రామీణ మరియు జిల్లా స్థాయి ప్రతిభను వెలికితీసేందుకు ఈ లీగ్ ఎంతగానో దోహదపడుతుందని అతిథులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నవరసన్ తదితరులు పాల్గొని మ్యాచ్‌ను వీక్షించారు.

## పెద్దాపూర్‌కు తెలంగాణ పబ్లిక్ స్కూల్: రూ.9.95 కోట్ల నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ

(ఆత్మకూరు - అన్వేషనేత్రం, అక్టోబర్ 14, 2026)



పెద్దాపూర్ గ్రామానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు కావడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.9.95 కోట్ల నిధులను కేటాయిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే ఈ పాఠశాల మంజూరైందని గ్రామ సర్పంచ్ ఎలుకటి రవి వెల్లడించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ ఎలుకటి రవి మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు ద్వారా పెద్దాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందుబాటులోకి వస్తుందన్నారు. ఆధునిక విద్యా సదుపాయాలతో పాఠశాల అందుబాటులోకి వస్తే గ్రామీణ విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు లభించడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దాపూర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పాఠశాల మంజూరుకు ప్రత్యేక కృషి చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి గ్రామ ప్రజల తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు

పరకాల అన్వేషనేత్రం, అక్టోబర్14, 2026

పరకాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ--మదన పోచమ్మ తల్లి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొలువుదీరిన అమ్మవారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు దర్శించుకున్నారు.



ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద పండితుల ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి మేఘనాథ్, సాదా మధుకర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలి

-ఓటు హక్కుపై దాడిని ఖండిస్తున్నాం!

-ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం!

-ఓటు తొలగించిన బహుజనుల తరుపున ఎమ్మార్పీఎస్ పోరాటం!

-ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ మాదిగ!

14/10/2026: హైదరాబాద్

భారత ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఓటు హక్కుపై జరుగుతున్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఈసీ జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ పేరుతో 13 కోట్ల మంది పేద దళిత గిరిజన మైనారిటీ వలస కార్మికుల ఓట్లను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్)రాష్ట్ర అధ్యక్షుడు కేదాసి మోహన్ మాదిగ అన్నారు ఈ మేరకు బుధవారం హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఫారం-6 లో చట్టవిరుద్ధ మార్పులు చేసి మిగతా ఇద్దరు కమిషనర్ల అభ్యంతరాలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆరోపించారు



సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది మేము ఫారం-6 మార్పులను ఆమోదించలేదు అని చెప్పినా కూడా కేంద్రం మౌనం వహించడం దురదృష్టకరమని ఎస్ఐఆర్ ప్రక్రియను వెంటనే నిలిపివేసి తొలగించిన 13 కోట్ల మంది ఓట్లను పునరుద్ధరించాలని సీఈసీ జ్ఞానేష్ కుమార్ ను పదవి నుంచి తొలగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఎన్నికల కమిషనర్ల నియామకంలో రాష్ట్రపతి ప్రధానితో పాటుగా ప్రధాన ప్రతిపక్ష నేత మరియు సుప్రీమ్ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తిని కమిటీ సభ్యులుగా చేర్చాలని కోరారు ఓటు లేకపోతే రాజ్యాంగం లేదని ఈ పోరాటం బీజేపీ ప్రతి పక్షాలది కాదని ఓటు ఉన్నోడు ఓటు లేనోడి మధ్య పోరాటంగా ఆయన అభివర్ణించారు ఓట్లు తొలగించబడిన దళిత బహుజనుల తరపున జరుగుతున్న ఈ పోరాటంలో మేడి పాపయ్య నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ముందు వరసలో ఉంట్టుందని అన్నారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తెలంగాణ

# అడ్డగూడూరు అభివృద్ధికి ముందడుగు.. ఎమ్మెల్యే మందుల సామేలుపై గ్రామస్థుల ప్రశంసల జల్లు

## మధ్యతరగతి విద్యార్థులకు సాంకేతిక విద్య చేరువ చేయడంపై హర్షాతిరేకం







అడ్డగూడూరు, సెప్టెంబర్ 14 ( అన్వేషనేత్రం ): మధ్యతరగతి, పేద కుటుంబాల విద్యార్థులకు సాంకేతిక విద్యను చేరువ చేసే దిశగా అడ్డగూడూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ, అధునాతన సాంకేతిక కేంద్రం ఏర్పాటుకు శంకుస్థాపన చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రాంత విద్యాభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఉన్నత సాంకేతిక విద్య, నైపుణ్య శిక్షణ కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేని విద్యార్థులకు ఈ కేంద్రాలు ఎంతో ప్రయోజనకరంగా మారనున్నాయని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా స్థానిక యువతకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందే అవకాశాలు మెరుగుపడటంతో పాటు, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మార్గం సుగమం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ముఖ్య సమాచారం

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయ సమావేశం

తేదీ అక్టోబర్ 15, 2026 గురువారం

సమయం: ఉదయం 11:00 గంటలకు

వేదిక సత్యసాయి కన్వెన్షన్, మడికొండ.

వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో నిర్వహించనున్న సమన్వయ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, రాజ్యసభ సభ్యులు శ్రీ వేం నరేందర్ రెడ్డి గారు, ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారుతో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొననున్నారు

ఇట్లు

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పాలకుర్తి

# రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

## పెంచిన వంటగ్యాస్ ధరలు తగ్గించాలి: ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి





నల్లగొండ, అక్టోబరు 14 (అన్వేషనేత్రం): రేషన్ దుకాణాల ద్వారా బియ్యంతోపాటు 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని, పెంచిన వంటగ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం కల్పించాలని కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి దశరథకు ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ బియ్యం, పప్పులు, వంటనూనెలు, కూరగాయల ధరలు పెరుగుతుండటంతో సామాన్య కుటుంబాల జీవనం భారంగా మారిందన్నారు. వంటగ్యాస్ ధరల పెరుగుదల మహిళలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం మరింత పటిష్ఠం చేయాలని, బియ్యంతోపాటు పప్పులు, వంటనూనె, చక్కెర తదితర 14 రకాల నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా అందించాలని కోరారు. పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించడంతోపాటు నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలన్నింటికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని, డీలర్లు లేని ప్రాంతాల్లో ఖాళీలను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. జనాభాకు అనుగుణంగా కొత్త రేషన్ దుకాణాలను ఏర్పాటు చేసి, సరుకుల పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

మహిళలు, బాలికలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పౌష్టికాహార పథకాలను సమర్థంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిత్యావసర సరుకులను అధిక ధరలకు విక్రయించడం, అక్రమంగా నిల్వ చేయడం, ఆహార పదార్థాల్లో కల్తీకి పాల్పడటం వంటి అక్రమాలను అరికట్టేందుకు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలన్నారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు, తూకాల్లో మోసాలు జరగకుండా పర్యవేక్షణ పెంచాలని, ప్రజల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ప్రజల ఆహార భద్రతను కాపాడటంతోపాటు మహిళలు, బాలికల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభావతి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు కొండ అనురాధ, పాతూరి గోవర్ధన, చనబోయిన నాగమణి, కౌసల్య, వెంకటమ్మ, సుల్తానా, సాయిదమ్మ, ఉమా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల మధ్య జల వివాదాలతో తెలంగాణకు నష్టం చేయొద్దు

## సీఎం రేవంత్ జోక్యంతో సమస్యకు పరిష్కారం చూపాలి

## మహబూబ్‌నగర్--నల్గొండ జల వివాదంపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 14 ( అన్వేషనేత్రం): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఒత్తిడి తెచ్చేందుకే జల వివాదాలను సృష్టిస్తున్నారా? అని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రశ్నించారు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల మధ్య నీటి పంపకాల విషయంలో వివాదాలు సృష్టించడం సరికాదని, దీనివల్ల తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలగకూడదని స్పష్టం చేశారు. రెండు జిల్లాల రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండలోని తన శిబిర కార్యాలయంలో బుధవారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు.

ఎదుళ్ల జలాశయం నుంచి నీటి కేటాయింపులపై వివాదం తలెత్తడం సమంజసం కాదన్నారు. ఈ జలాశయం నుంచి



రోజుకు 1.5 టీఎంసీల నీటిని పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి, 0.5 టీఎంసీలను డిండి ఎత్తిపోతల పథకానికి కేటాయించే అంశానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో నీటి పంపకాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలకు చెందిన మంత్రులు, శాసనసభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యను సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు.

తెలంగాణ రాష్ట్రాన్ని నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించుకున్నామని, ఇప్పుడు జిల్లాల మధ్య నీటి వివాదాలతో పరస్పరం విభేదించడం తగదని అన్నారు. మహబూబ్‌నగర్ ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరించకూడదని హితవు పలికారు. ప్రాంతాల మధ్య సోదరభావాన్ని కాపాడుతూ రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యమివ్వాలని పేర్కొన్నారు.

పాలమూరు--రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పథకాల పనులను వేగంగా పూర్తి చేయాలని గుత్తా సూచించారు. ప్రాజెక్టుల విషయంలో సాంకేతిక అంశాలు, ఆర్థిక భారం, నీటి తరలింపునకు పట్టే సమయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. నార్లాపూర్ నుంచి నీటిని తరలిస్తే అదనపు ఖర్చుతోపాటు ఎక్కువ సమయం పడుతుందని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఇంజినీర్లు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని సూచించారు.

ఫ్లోరైడ్ సమస్యతో సుదీర్ఘకాలం బాధపడిన నల్గొండ జిల్లాకు తగిన సాగునీటి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు జిల్లాల రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నీటి పంపకాలపై సమన్వయంతో నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని గుత్తా సూచించారు. జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతుండటం జలవిద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం చూపుతుందని అన్నారు. నీటిని, విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. రబీ సీజన్‌లో అధిక నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని రైతులకు సూచించారు. జిల్లాల మధ్య వివాదాలకు తావివ్వకుండా, పరస్పర సహకారంతో జల సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు.

# ఆర్టీఐ చట్టం అమలులో రాష్ట్రస్థాయిలో ఉత్తమ జిల్లాగా సూర్యాపేటకు గుర్తింపు..

కృషి చేసిన కలెక్టర్‌కు ఎస్పీ శుభాకాంక్షలు.

సూర్యాపేట జిల్లా జిల్లా ప్రతినిధి పెట్రోల్ 14 (అన్వేషనేత్రం):

సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ యాక్ట్ , 2005) అమలులో సూర్యాపేట జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాగా రవీంద్రభారతి లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నంద్ లాల్ పవార్, ఐఏఎస్ ని జిల్లా ఎస్పీ కె. నరసింహ బుధవారం రోజున కలక్టర్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంతో పాటు సమాచార హక్కు చట్టం అమలులో జిల్లా యంత్రాంగం కనబరిచిన పనితీరుకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్



నాయకత్వంలో సూర్యాపేట జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపి, జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందించడం, ప్రభుత్వ శాఖల పనితీరులో పారదర్శకతను పెంపొందించడం, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమర్థవంతమైన పరిపాలనలో జిల్లా యంత్రాంగం మరిన్ని విజయాలు సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు.

# చర్చి ప్రహరీ గోడ కూల్చివేసిన వ్యక్తులపై కేసు పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలి

## సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్

## బిషప్ దుర్గం ప్రభాకర్







సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ :14 (అన్వేషనేత్రం):

సూర్యాపేట మండల కేంద్రం లోని కేసారం గ్రామంలో బేతెస్థ ప్రార్ధన మందిరం లోనికి అక్రమంగా మరణాయుదాలతో ప్రవేశించి చర్చి ప్రహరీ గోడను కూల్చిన వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలనీ సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్ అన్నారు. సూర్యాపేట మండలంలోని కేకారంగా గ్రామాల్లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేసారం లేటెస్ట్ ప్రార్ధన మందిరంపై దారులు చేయడం అమాంచమని

ఇలాంటి సంఘటనలు జరుగకుండా ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ,ప్రార్ధన మందిరలపై దాడులు చేయడం ముర్కత్వం అనీ దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము ఇలాంటి సంఘటనలు సమాజానికి మంచిది కాదనీ గత ప్రభుత్వం హయాంలో ఇలాంటి సంఘటనలు జరుగలేదని సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. డా.జలగం జేమ్స్ అన్నారు. ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ 20 సంవత్సరాలక్రితం సేవంత్ డే చర్చి కొరకు 0.03 కుంటల భూమిని 2007లో సేవంత్ డే సంస్థ కు చింత లాలయ్య అమ్మి అదే రోజు గ్రామం లో ఒక ఎకరం భూమిని కొనుగోలు చేశారని, ఇప్పుడు తన కొడుకు చింత ఇంద్రయ్య ఆర్. యం. పి డాక్టర్ అక్రమంగా అమ్మిన భూమిని కూడా పట్టా చేయించుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలను మోసం చేసి రైతు భరోసా, పి. యం. కిసాన్ డబ్బులు తీసుకోవడం జరుగుతుందనీ ఈ విషయం పై ఇప్పటికే తహసీల్దార్,సూర్యాపేట ఆర్. డి. ఓ.కు పిర్యాదు చేసి మా చర్చి భూమిని చింత ఇంద్రయ్య పట్టా నుండి తొలగించాలని కొరమని అన్నారు, ఈ విషయం పై రూరల్ యస్. ఐ మరియు రూరల్ సి. ఐ మరియు డి. యస్. పి ద్రుష్టి కీ కూడా తీసుకెళ్ళామనీ అన్నారు. బిషప్ దుర్గం ప్రభాకర్ సేవంత్ డే సంస్థ నుండి బేతెస్థ మినిస్ట్రీస్ తరుపున 2025 లో కొనుగోలు చేశారని అప్పటి నుండి ఇంటి నెంబర్, నల్ల కనెక్షన్, కరెంట్ మీటర్ కలిగి ఉన్నామని అన్నారు. చింత ఇంద్రయ్య మా నాన్న రోడ్డు పేస్ ఎక్కువ ఇచ్చారు మీరు వెనక్కి పోవాలి అనీ గ్రామ పెద్దల సమక్షంలో చెప్పగా గ్రామ పెద్దలను గౌరవించి తూర్పు 12 పిట్స్ తగ్గి ఉత్తరం 22 పిట్స్ పెరిగాము అనీ అంతటితో ఆగాకుండా ఇంకా హద్దులు మారమని వత్తిడి చేయడం, బెదిరింపులకు పాల్పడుతున్నారని,ఇంటి నెంబర్ ఇచ్చినందుకు గ్రామ కార్యదర్శి నీ కూడా బెదిరిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమం లో బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, రెవ. పంది మార్క్, యం. రూబెన్, బాణాల సైమన్, మామిడి క్రీస్థోఫర్, పిట్టల సామెలు, పి. వి. బోయాజ్, బొల్లెద్దు మోష, మిద్దె హెబ్రోన్ రాజు తదితరులు పాల్గొన్నారు

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# ఆట



## వినూ మంకడ్ ట్రోఫీలో ఆడనున్న ఆర్యవీర్ సెహ్వాగ్

టీమిండియా మాజీ విధ్వంసకర ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తన ధనాధన్ బ్యాటింగ్ తో భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక ముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన వారసుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా తండ్రి బాటలోనే వేగంగా దూసుకొస్తున్నాడు. 18 ఏళ్ల ఈ యువ బ్యాటర్‌కు ఢిల్లీ క్రికెట్లో అరుదైన అవకాశం దక్కింది. రాబోయే ప్రతిష్టాత్మక వినూ మంకడ్ ట్రోఫీ కోసం ఆర్యవీర్ సెహ్వాగ్‌ను ఢిల్లీ అండర్-19 జట్టు కెప్టెన్‌గా నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించారు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వినూ మంకడ్ ట్రోఫీ కోసం 16 మంది సభ్యులతో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది. విశాఖపట్నం వేదికగా అక్టోబర్ 8 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో ఢిల్లీ జట్టును ఆర్యవీర్ ముందుకు నడిపించనున్నాడు. ఓ ప్రధాన జట్టుకు నాయకత్వం వహించడం ఆర్యవీర్‌కు ఇదే తొలిసారి కావడంతో ఈ నిర్ణయం ఆసక్తికరంగా మారింది. జట్టుకు అర్నవ్ బుగ్గా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.గత కొన్ని నెలలుగా ఆర్యవీర్ సెహ్వాగ్ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఇటీవల రాజ్‌కోట్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో భారత అండర్-19 జట్టు తరఫున ఆడి తన సత్తా చాటాడు. వర్షం కారణంగా అంతరాయం కలిగిన తొలి మ్యాచ్‌లో 28 పరుగులు సాధించిన ఆర్యవీర్.. రెండో మ్యాచ్‌లో 47 పరుగులతో మెరిసి తృటిలో అర్థసెంచరీ చేజార్చుకున్నాడు. ఇక మూడో వన్డేలో కూడా 34 పరుగుల కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయంలో భాగమయ్యాడు.అంతే కాకుండా ఢిల్లీ ప్రీమియర్ లీగ్(డీపీఎల్)లో వెస్ట్ ఢిల్లీ లయన్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆర్యవీర్ సెహ్వాగ్.. అంతకుముందు కూచ్ బెహార్ ట్రోఫీలో మేఘాలయపై ఏకంగా 297 పరుగులతో భారీ ఇన్నింగ్స్ ఆడి క్రికెట్ వర్గాల దృష్టిని ఆకర్షించాడు. నాయకుడిగా, బ్యాటర్‌గా వినూ మంకడ్ ట్రోఫీలో తన ముద్ర వేసేందుకు ఆర్యవీర్ కు ఇది సరైన వేదిక కానుంది.








## షాయ్ హోప్ సరికొత్త రికార్డు

ఇండియా, వెస్టిండీస్ మధ్య జరిగిన వన్డే సిరీస్ పరుగుల ప్రవాహంతో క్రికెట్ అభిమానులకు భారీ వినోదాన్ని అందించింది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌లో ఇరు జట్ల బ్యాటర్లు ఏకంగా 10 సెంచరీలు బాది రికార్డు సృష్టించారు. కరీబియన్ కెప్టెన్ షాయ్ హోప్ రెండు సెంచరీలు బాది ప్రస్తుతం ఆడుతున్న క్రికెటర్ల జాబితాలో ఇంగ్లాండ్ స్టార్ జో రూట్‌ను అధిగమించాడు. అయితే వన్డే క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన యాక్టివ్ ప్లేయర్లలో భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ మొదటి రెండు స్థానాల్లో తిరుగులేని ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఈ సిరీస్‌లో కరీబియన్ కెప్టెన్ షాయ్ హోప్ అద్భుతమైన ఫామ్‌ను కనబరిచాడు. వరుసగా రెండు సెంచరీలు బాదడంతో వన్డేల్లో అతని శతకాల సంఖ్య 21కి చేరింది. కేవలం 152 ఇన్నింగ్స్‌ల్లోనే హోప్ ఈ మార్కును అందుకున్నాడు. దీనితో 184 ఇన్నింగ్స్‌ల్లో 20 సెంచరీలు చేసిన జో రూట్‌ను వెనక్కి నెట్టి హోప్ నాల్గో స్థానానికి చేరుకున్నాడు. విండీస్ జట్టుకు హోప్ సాధించిన ఈ ఘనత కొండంత కొండంత బలాన్నిచ్చింది.వన్డే ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీకి ఎవరు పోటీ రాలేరని మరోసారి రుజువైంది. తిరువనంతపురం వన్డేలో 139 పరుగుల ధనాధన్ ఇన్నింగ్స్‌తో కోహ్లీ తన వన్డే కెరీర్‌లో 55వ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ప్రపంచంలో వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్‌గా తన రికార్డును మరింత పటిష్టం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ మొత్తంలో 86 సెంచరీలు పూర్తి చేసుకున్న కోహ్లీ, సచిన్ టెండూల్కర్ సెంచరీల సెంచరీ రికార్డుకు కేవలం 14 సెంచరీల దూరంలో ఉన్నాడు. 2027 ప్రపంచకప్ వరకు ఆడే యోచనలో ఉన్న కోహ్లీ ఈ మైలురాయిని సులభంగా దాటేలా కనిపిస్తున్నాడు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ 35 వన్డే సెంచరీలతో ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌పై రెండో వన్డేలో సెంచరీ సాధించిన హిట్‌మ్యాన్, మూడో వన్డేలో 92 పరుగుల వద్ద అవుటై తృప్తిలో వరుసగా రెండో సెంచరీ చేజార్చుకున్నాడు. ప్రస్తుతం మూడో స్థానంలో ఉన్న క్వింటన్ డికాక్ (23 సెంచరీలు) కంటే రోహిత్ ఏకంగా 12 సెంచరీల ఆధిక్యంలో ఉన్నాడు. 2027 ప్రపంచకప్ లక్ష్యంగా సాగుతున్న రోహిత్ శర్మ వన్డేల్లో సచిన్ రికార్డును అధిగమించే దిశగా అడుగులు వేస్తున్నాడు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



## సక్సెస్ మాత్రం అందుకోలేకపోతున్నారు

పాయల్ రాజ్‌పుత్‌కు ఆఫర్లు తగ్గాయా? ఒకే ఒక్క సినిమాతో స్టార్‌గా మారి.. ఇప్పుడు మళ్లీ గట్టిగా ప్రయత్నిస్తున్న ఈ హీరోయిన్ తెలుగు సినీ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అవసరం లేని పేరు పాయల్ రాజ్‌పుత్. అందం, గ్లామర్‌తో పాటు నటనతోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కెరీర్ ప్రారంభంలోనే భారీ సక్సెస్‌ను అందుకుంది. అయితే ఆ తర్వాత అదే స్థాయిలో వరుస విజయాలను అందుకోలేకపోయింది. దీంతో ఒకప్పుడు వరుస అవకాశాలతో బిజీగా కనిపించిన పాయల్.. ఇప్పుడు ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటోంది. పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌ను 'ఆర్ 100'కు ముందు.. ఆ తర్వాత అని చెప్పుకోవచ్చు. 2018లో అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సంచలన విజయాన్ని అందుకోవడంతో పాయల్ ఒక్కసారిగా టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఇందులో ఆమె పోషించిన ఇందు పాత్ర ప్రేక్షకులపై బలమైన ముద్ర వేసింది. ముఖ్యంగా నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో పాయల్ చూపించిన నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. పాయల్ కూడా పలుమార్లు 'ఆర్ 100' తన జీవితాన్ని మార్చేసిన సినిమా అని చెప్పుకొచ్చింది. 'ఆర్100' తర్వాత పాయల్‌పై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు మాత్రం ఆమెకు ఆశించిన స్థాయిలో విజయాలను అందించలేకపోయాయి. 'సీత', 'ఆర్ డీ ఎక్స్ లవ్', 'వెంకీ మామ', 'డిస్కో రాజా', 'అనగనగా ఓ అతిథి', 'తీస్ మార్ ఖాన్', 'జిన్నా', 'మయా పేటిక', 'రక్షణ' వంటి చిత్రాల్లో నటించినప్పటికీ.. 'ఆర్ ఎక్స్ 100' స్థాయి ఇంపాక్ట్ మాత్రం మరోసారి రాలేదు. ఆర్ 100 తర్వాత పాయల్‌కు మరోసారి బలమైన గుర్తింపు తీసుకొచ్చిన సినిమా 'మంగళవారం'. అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో షైలుగా ఆమె చాలా విభిన్నమైన పాత్రను పోషించింది. ఈ పాత్ర కోసం మానసికంగా, భావోద్వేగంగా చాలా కష్టపడాల్సి వచ్చిందని పాయల్ స్వయంగా చెప్పింది. 'మంగళవారం' తన కెరీర్‌లో మరో ముఖ్యమైన చిత్రంగా నిలిచింది. ఈ సినిమా ద్వారా తాను కేవలం గ్లామర్ పాత్రలకు మాత్రమే పరిమితం కాదని పాయల్ నిరూపించుకునే ప్రయత్నం చేసింది. కానీ స్టార్ హీరోయిన్ స్థాయిలో వరుసగా భారీ కమర్షియల్ సినిమాలు, పెద్ద హీరోల సరసన అవకాశాలు రావడం మాత్రం తగ్గింది. దీనిపై గతంలో పాయల్ కూడా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'ఆర్100'లో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్ర చేయడం వల్ల ప్రేక్షకులు, దర్శకులు తనను అదే తరహా పాత్రల్లో ఊహించి ఉండొచ్చని ఆమె అభిప్రాయపడింది. తాను అన్ని రకాల పాత్రలు చేయాలనుకుంటున్నానని, ఇంకా తనకు చాలా దూరం వెళ్లాల్సి ఉందని చెప్పింది. రీసెంట్ గా లీడర్ అనే సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది.





## 50 కోట్ల క్లబ్బులో 'మందాడి'

తమిళంలో హాస్య నటుడిగా కెరీర్ ప్రారంభించి, తర్వాత కథానాయకుడిగా మారిన నటుడు సూరి. తెలుగులో యూట్యూబ్ ఫిలిమ్స్ నుంచి కెరీర్ స్టార్ట్ చేసి, తర్వాత సినిమాల్లో హీరోగా స్నేహితుడి పాత్రలు చేసి, ఆ తర్వాత హీరోగా మారిన నటుడు సుహాస్. వీళ్ళిద్దరూ కలిసి నటించిన సినిమా 'మందాడి'. మందాడి'లో సూరి హీరోగా, సుహాస్ విలన్‌గా నటించారు. ఈ చిత్రాన్ని ఎల్రెడ్ కుమార్ సమర్పణలో ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ పతాకంపై ఎల్రెడ్ కుమార్ నిర్మించారు. మతిమారన్ పుగళేంది దర్శకుడు. సూరి సరసన మహిమా నంబియార్ కథానాయికగా నటించగా... సత్యరాజ్, రవీంద్ర విజయ్, మిథున్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. కలెక్షన్స్ పరంగా ఈ సినిమా సరికొత్త రికార్డులు క్రియేట్ చేసింది. బాక్స్ ఆఫీస్ బరిలో 'మందాడి' సినిమా 150 కోట్ల రూపాయలు కలెక్ట్ చేసింది. ఏపీ, తెలంగాణలో ఈ చిత్రాన్ని మైత్రి మూవీ డిస్ట్రిబ్యూటర్స్ సెప్టెంబర్ 10న విడుదల చేసింది. తెలుగులో మంచి స్పందన అందుకుంది. తమిళనాడు బాక్స్ ఆఫీస్ లెక్కలు చూస్తే... కొత్త రికార్డులను క్రియేట్ చేసింది. తమిళ, తెలుగు రాష్ట్రాలతో పాటు విడుదల చేసిన అన్ని ఏరియాలలో 'మందాడి'కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434